జనగణనలో ప్రజలు భాగస్వాములు కావాలి

జనగణనను పరిశీలిస్తున్న సాయికాంత్‌వర్మ

కలెక్టరేట్, గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ప్రజలు జనగణనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సాయి కాంత్ వర్మ పిలుపునిచ్చారు. గుంటూరు రూరల్ మండలం బుడంపాడులో జనగణన ప్రక్రియను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఇళ్ల వద్ద యజమానులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన సమాచారం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన తదితర ప్రణాళికలు రూపొందించడానికి వీలవుతుందన్నారు. నగర కమిషనర్ కె.మయూర్ అశోక్, తహసీల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

'డివిజన్ల పునర్విభజన ప్రక్రియ సక్రమంగా జరగలేదు'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ సక్రమంగా జరగలేదని ఎమ్మెల్యే గళ్లా మాధవి అభిప్రాయం వ్యక్తం చేశారు. గుంటూరులో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. 'రోడ్లు దాటిన తర్వాత రెండు లైన్లు ఓ వైపు, నాలుగు లైన్లు మరోవైపు కలిపి డివిజన్లు రూపొందించడం సరికాదు. ఈ అంశంపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని దిల్లీ నుంచి వచ్చాక కమిషనర్, సిటీ ప్లానర్‌తో సమీక్ష నిర్వహించి సరైన విధి, విధానాలతో ముందుకెళ్తాం. అంబటి రాంబాబు దగ్గర వెకిలితనం, అవహేళన, నిందలు మోపడం తప్ప ఏమీ చేయలేరు. వైకాపా హయాంలో ఇంధన ధరలు పెరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు'.. అని ప్రశ్నించారు.

సిక్స్‌లు కొట్టేదెవరో..!

వేసవి క్రికెట్ శిబిరానికి విశేష స్పందన

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే

మన దేశంలో క్రికెట్‌కు ప్రజాదరణ ఎక్కువ. పిల్లలు ఉదయం లేచింది మొదలు బ్యాట్, బాల్ పట్టుకుని గల్లీల్లో ఆడేస్తారు. అటువంటి వారికి వేసవి శిబిరాలు ఉపయుక్తంగా మారాయి. తల్లిదండ్రులు సైతం పిల్లలకు చదువుతో పాటు ఏదో ఒక క్రీడాంశంలో ప్రతిభ చాటాలని ప్రోత్సహిస్తున్నారు. ఈనేపథ్యంలో వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం చిన్నారులతో కళకళలాడుతోంది.

● ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా క్రికెట్ త్రిసభ్య కమిటీ నిర్వహణలో మాజేటి గురవయ్య క్రీడా మైదానంలో ఈ నెల 5వ తేదీ నుంచి వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. సుమారు 420 మంది క్రీడాకారులు అండర్- 10, 12, 14, 16 బాలబాలికలు పాల్గొంటున్నారు. ఐపీఎల్ ప్రభావంతో క్రికెట్‌పై మోజు పెరిగిపోయింది. దీనికి తోడు ఏసీఏ ఉచితంగా వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాలను జిల్లాల్లో ఏర్పాటు చేయడం విశేషం.

శిక్షణలో మెలకువలు ఇలా..

శిబిరంలో ఉదయం 6 గంటలకు తేలికపాటి వ్యాయామాలు చేయిస్తున్నారు. తర్వాత బ్యాటింగ్ నైపుణ్యాలైన డిఫెన్స్, ఫ్రంట్‌ఫుట్ డ్రైవ్స్, కవర్ డ్రైవ్‌లపై శిక్షణ ఇస్తున్నారు. బౌలర్స్‌కి బేసిక్ గ్రిప్స్, ఫాస్ట్ బౌలింగ్, మీడియం ఫేస్, స్పిన్ బౌలింగ్‌లో మెలకువలు చెబుతున్నారు. వికెట్ కీపింగ్‌పై ఆసక్తి ఉన్న వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. ఫీల్డింగ్‌లోని పొజిషన్స్, బాల్ పట్టుకునే విధానం, ఫాలోత్రో మొదలగు నైపుణ్యాలకు సాన పెడుతున్నారు. క్యాంపు ముగిసే ముందు యువ క్రీడాకారులతో యోగా సాధన చేయిస్తున్నారు. ఈ శిబిరంలో 50 మంది బాలికలు పాల్గొనడం విశేషం.

బ్యాటింగ్‌లో తర్ఫీదు పొందుతూ..

ప్రతిభావంతులైన యువ క్రీడాకారుల వెలికితీత

గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు ఈ ఏడాది ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్‌లు జిల్లాల్లో ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారు. అన్ని జిల్లాల్లో టాలెంట్ హంట్ నిర్వహిస్తున్నారు. ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులను ఎంపిక చేసి ప్రత్యేకంగా అకాడమీల్లో అంతర్జాతీయ కోచ్‌లతో ఉచిత శిక్షణ ఇప్పించనున్నారు. వచ్చే నెల 6వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుంది.

- జి.వి.ఎస్.శరత్‌బాబు, టి.వి.శివరామకృష్ణ, సీహెచ్.వి.నాగరాజు, త్రిసభ్య కమిటీ సభ్యులు

బస్తాలు తీయరు.. ఖాళీ చేయరు

షెడ్డు నిండిపోవడంతో బయట పోసిన పసుపు కొమ్ములు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: పసుపు వ్యాపార రీత్యా ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు మంచి సీజన్‌గా చెబుతారు. ఆ సమయంలో దుగ్గిరాల పసుపు యార్డుకు సరకు ఎక్కువగా వస్తుంటుంది. ఇలా తెచ్చిన పసుపు కొమ్ములను గుట్టలుగా పోస్తారు. వాటిని చూసి వ్యాపారులు కొనుగోలు చేసి.. వెంటనే వారి గోదాములకో, వ్యాపార కేంద్రానికో తరలించాలి. కానీ ఇది జరగడం లేదు. ఆ బస్తాలను రోజుల తరబడి యార్డులోని షెడ్‌లలోనే ఉంచేస్తున్నారు. ప్రస్తుతం వేల సంఖ్యలో బస్తాలు ఉండిపోవడంతో కొత్తగా వచ్చే సరకును రైతులు ఆరుబయట పోస్తున్నారు. ఒక వేళ వర్షం వచ్చి తడిస్తే ఆ బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై కడప, కృష్ణా జిల్లాల రైతులు మంగళవారం ఉన్నత శ్రేణి కార్యదర్శి సుబ్బారావును నిలదీశారు. పరిస్థితిని చక్కదిద్దుతామని ఆయన సమాధానం ఇచ్చారు.

'దళితులందరూ జగన్‌పై పోరాటం చేయాలి'

మాట్లాడుతున్న మాణిక్యరావు, పక్కన నాయకులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా చేశారని, ప్రతి దళితుడు జగన్ అండ్ కోపై పోరాటం చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'వైకాపా హయాంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు జరిగాయి. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను కిరాతకంగా హత్య చేయించి డోర్ డెలివరీ చేశారు. మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలకు గురిచేసి పిచ్చోడిగా ముద్రవేసి చావగొట్టారు. అందుకే ఈనెల 21 వరకు గుంటూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని ఎస్సీ కాలనీల్లో సమావేశాలు నిర్వహించి దళితులపై వైకాపా చేసిన హత్యలు, దాడులు, అరాచకాలు గురించి ప్రజలకు వివరిస్తూ ఎండగట్టాలి. అంబటి రాంబాబు సీఎం చంద్రబాబుపై అవాకులు, చవాకులు పేలుతున్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలి'.. అని హెచ్చరించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ 'సంతానోత్పత్తి రేటు ప్రస్తుతం ఏపీలో పడిపోయింది. ఇది అత్యంత ప్రమాదకరం. హత్యలు, దోపిడీలు తప్ప వైకాపాకు రాష్ట్ర భవిష్యత్తుపై ఎటువంటి ప్రణాళికలు ఉండవు'.. అని విమర్శించారు. నాయకులు గుడిమెట్ల దయారత్నం, వేమూరి మైనర్‌బాబు, చిట్టెం సింధు పాల్గొన్నారు.

'రాజధానిపై వైకాపా విషప్రచారం'

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అమరావతి రాజధానిపై వైకాపా అధినేత జగన్.. తన పేటీఎం బ్యాచ్ పేర్ని నాని, అంబటి రాంబాబులతో విషప్రచారం చేయిస్తున్నారని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు మండిపడ్డారు. కన్నావారితోటలోని సొసైటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధుల్ని సమకూర్చుకుంటూ అమరావతి రాజధాని అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు. శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అమరావతిపై విషం చిమ్ముతున్నారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా మారలేదు. భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగితే ఒక్క సీటు రావడం కూడా కష్టమే. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై పేర్ని నాని వ్యాఖ్యలు ఆక్షేపణీయం. జన్మభూమిపై మమకారంతో పెమ్మసాని ఇక్కడకు వచ్చారు. ఆయన గుంటూరు జిల్లా, నగరంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరూ కొనియాడుతున్నారు. అది మీకు వినిపించట్లేదా? వైకాపా అధినేత జగన్, పేర్ని నాని, జోగి రమేష్, అంబటి రాంబాబుల్లో ఎవరైనా పెమ్మసానిపై పోటీ చేసి గెలవాలి'.. అని సవాల్ విసిరారు.

కార్యాలయాల్లో నాలుగో తరగతి ఉద్యోగులు కీలకం


ప్రమాణ స్వీకారం చేస్తున్న సంఘ నూతన కార్యవర్గం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జిల్లా ఎన్నికలు కన్నావారితోటలోని ఏపీఎన్జీవో హోంలో మంగళవారం జరిగాయి ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా పి. కోటేశ్వరరావు, సహాధ్యక్షుడిగా వి.రమేష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా బి.వినోద్‌చౌదరి, కార్యదర్శిగా ఎం.సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.రాణి, సంయుక్త కార్యదర్శులుగా పి.వెంకటేశ్వరరావు, వి.విజయ్‌ప్రసాద్, కోశాధికారిగా ఎం.మల్లికార్జుననాయక్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బి.కృష్ణకిశోర్ తెలిపారు. సంఘంలోని ఒక్కో పోస్టుకు ఒక్కొక్క నామినేషనే దాఖలు కావడంతో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సభలో ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో నాలుగో తరగతి ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సేవాభావంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నాలుగో తరగతి ఉద్యోగి అకాల మరణం చెందితే.. వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందిస్తామని అధ్యక్షుడు కోటేశ్వరరావు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఏపీఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శి ఎ.శ్యాంసుందర్ శ్రీనివాస్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్, కార్యదర్శి జి.సుబ్బనారాయణ, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

కోలుకున్న డయేరియా బాధితులు

చేబ్రోలు: చేబ్రోలులోని కొత్త రెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో నిల్వ ఆహారం తినడంతో డయేరియా ప్రబలి సుమారు 60 మంది అస్వస్థతకు గురయ్యారు. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి వైద్య శిబిరం నిర్వహించడంతో అంతా కోలుకున్నారు. దీంతో స్థానికులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ మెయిల్ పంపించారు. అందరూ కోలుకుని ఇంటికి వెళ్లడంతో కలెక్టర్ సాయికాంత్ వర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 15న కొత్త రెడ్డిపాలెంలో డయేరియా ప్రబలుతున్నట్టు వార్త అందిన వెంటనే సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. వెంటనే గ్రామంలో పర్యటించి యుద్ధప్రాతిపదికన జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడంతోనే అందరూ సురక్షితంగా ఇంటికి చేరుకున్నారని వివరించారు.

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ICL ఇంటర్నేషనల్ కొరియర్స్
REGIONAL NETWORK PARTNER

V ప్లాటినో సినిమాస్ వెనుక, చంద్రమౌళి నగర్ 7వ లైన్, వెంకటేష్ టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, గుంటూరు-7.

US, UK, కెనడా, దుబాయ్, యూరప్ & World wide
పచ్చళ్లు, స్వీట్స్, బట్టలు, గిఫ్ట్స్, డాక్యుమెంట్స్, మెడిసిన్స్, పూజ మందిరాలు, మొ॥వి

విదేశాలకు అతి తక్కువ ధర మరియు వేగవంతమైన సర్వీస్

గత 11 సంవత్సరాలుగా మమ్ములను ఎంతగానో ఆదరిస్తున్న మా కస్టమర్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ... సదా మీ సర్వీసులో

మీ కోనేరు శివకిషోర్ ✆7799256644

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ
జిల్లా కార్యాలయము, కలెక్టరేట్ కాంపౌండ్, గుంటూరు ఫోన్:0863-2321149, 7702003536.

యల్.పి.జి. సిలిండర్లు రెండవ దశ రవాణా (స్టేజ్-2) రీటెండరు (2nd Call) ప్రకటన

టెండర్ నోటీసు నెం.LPG/18/2026-27 తేది: 19-05-2026

2026-27వ ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి జిల్లా పౌర సరఫరాల సంస్థ, గుంటూరు వారి ఆధ్వర్యములో నిర్వహించుచున్న LPG Retail Outlets, గుంటూరు మరియు తెనాలి నందు గల (పినపాడు) వినియోగదారులకు LPG సిలిండర్లు రవాణా మరియు డోర్ డెలివరి చేయుటకు "డోర్ డెలివరీ కాంట్రాక్టరు" నియామకమునకుగాను ఆసక్తి ఉన్న వ్యక్తులు, ఏజెన్సీల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది.

టెండరు ఫారములు నియమ నిబంధనల పత్రములకు రూ.5,900/- బ్యాంకు డ్రాఫ్ట్ రూపములో ఏదైన షెడ్యూల్ మరియు జాతీయం చేయబడిన బ్యాంకుల నుండి జిల్లా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు గుంటూరులో చెల్లింపబడునట్లుగా దాఖలు చేసి టెండర్ ఫారం మరియు సంబంధిత పత్రములను అన్ని పని దినములలో జిల్లా మేనేజర్, గుంటూరు వారి కార్యాలయము నందు పొందగలరు.

(1) టెండర్ ఫారం పొందు తేదీలు	: 20.05.2026 ఉదయము 11.00 గం.ల నుండి 25.05.2026 మధ్యాహ్నము 12.00 గం.ల వరకు.
(2) టెండర్ ఫారంలు స్వీకరించు తేది	: 25.05.2026 మధ్యాహ్నము 3.00 గం.ల వరకు
(3) టెండర్లు తెరుచు తేదీ	: 26.05.2026 ఉదయము 11.00 గం.లకు (టెక్నికల్ బిడ్) మధ్యాహ్నం 3.00 గం.లకు (ఆర్థిక బిడ్)
(4) టెండర్ ప్రాసెస్ జరుగు ప్రదేశము	: జిల్లా సంయుక్త కలెక్టర్ కార్యాలయం, కలెక్టర్ ఆఫీస్, గుంటూరు.

సదరు టెండర్లు పరిశీలన అనంతరము రద్దు చేయుటకు, తిరస్కరించుటకు మరియు కొత్తగా టెండర్లు పిలుచుటకు సంయుక్త కలెక్టర్, గుంటూరు వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది. ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9963479159 & 7702003567.

సం/- (అశుతోష్ శ్రీవాస్తవ),
సంయుక్త కలెక్టర్ మరియు ఎక్స్ అఫీషియో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్, గుంటూరు జిల్లా.

సమస్యలు పరిష్కరించకుండా నోటీసులు ఎలా ఇస్తారు..?

తుళ్లూరు భూసేకరణ గ్రామ సభలో ప్రశ్నించిన రైతులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సమస్యలను పరిష్కరించకుండా తమకు ఎందుకు భూ సేకరణ నోటీసులు పంపుతున్నారంటూ తుళ్లూరుకు చెందిన రైతులు సీఆర్డీఏ అధికారులను ప్రశ్నించారు. మంగళవారం ఉదయం తుళ్లూరులో భూ సేకరణ అంశంపై సీఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ జరిగింది. సీఆర్డీఏ కమిషనర్ వి.విజయరామరాజు, అదనపు కమిషనర్‌లు ఏ.భార్గవతేజ హాజరై గ్రామస్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. గ్రామంలో సుమారు 70 మంది రైతులకు సంబంధించిన 8 ఎకరాల భూమిని భూ సేకరణలో తీసుకోవటానికి ప్రతిపాదించామని, ఆర్-1 జోన్‌లో గ్రామ కంఠాల కోసం 49 మంది అర్జీలు అందించారని కమిషనర్ తెలిపారు. వారం రోజుల్లో ప్రత్యేక కమిటీతో సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. టీడీఆర్ బాండ్లను ఆన్‌లైన్ చేసి వినియోగించుకొనేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామం మీదుగా నిర్మిస్తున్న ఈ-5, ఎన్-13 రహదారుల నిర్మాణంలో సుమారు 146 మంది ఇళ్లు, స్థలాలు కోల్పోతున్నారు. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ ద్వారా వీరందరికీ సీఆర్డీఏ పరిహారం అందించి ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాల్సి ఉంది.

★ ఇప్పటికే గ్రామంలోని సుమారు 1200 మంది రైతులు తమ ఇళ్లు, స్థలాలు రాజధాని నిర్మాణానికి ఇవ్వటానికి అంగీకరించారు. ఇంకొంత మంది అంగీకరించాల్సి ఉంది. వారికి కూడా భూ సేకరణ నోటీసులు రావడంతో సీఆర్డీఏ అధికారులను ప్రశ్నించారు. రోడ్డు సదుపాయాలతో ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించిన తరువాతే ఇళ్లు తొలగించే ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. 2014-19 మధ్య రాజధాని రోడ్ల నిర్మాణంలో కోల్పోతున్న స్థలాలను మొత్తంగా తీసుకొని ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించారని, ఇప్పుడు కూడా అదే విధానాన్ని కొనసాగించాలని పలువురు కోరారు. ఆ సమస్యను పరిష్కరించిన తరువాతే నోటీసులు అందిస్తామని సీఆర్డీఏ కమిషనర్ చెబుతుండగా.. అదే సమయంలో కొంతమంది రైతుల ఇళ్లకు రిజిస్టర్ పోస్టులో నోటీసులు రావటంతో గ్రామస్థులు విస్తుపోయారు.

రైతులు ఏం కోరారంటే... ★ గ్రామం నుంచి వెలుపలకు వెళ్లేందుకు రోడ్డు మార్గాలు లేవు. ట్రంక్ రోడ్ల పక్కన సర్వీసు రోడ్లు నిర్మించి గ్రామానికి రహదారులను ఏర్పాటు చేయాలి. ★ గ్రామ కంఠాల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలి. ★ వీధి పోటు వచ్చిన రిటర్నబుల్ ప్లాట్లను రద్దు చేసి ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలి. ★ టీడీఆర్ బాండ్లు బదులు సాధ్యమైనంత వరకు చిన్న సైజు ప్లాట్లను కేటాయించాలి. ★ తుళ్లూరులో మేరీమాత హైస్కూల్‌కు గ్రామంలో 14 ఎకరాల భూమి ఉంది. దాన్ని భూ సేకరణ చేసి గ్రామకంఠాలు ఇవ్వాల్సిన వారికి మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో భూ సేకరణ అధికారి మధుసూదనరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.పద్మావతి, ఇతర సీఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

తనువు చాలించి.. తరగని స్ఫూర్తి నింపి..

సీతారావమ్మ (పాత చిత్రం)

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పొన్నూరు మండలం మునిపల్లికి చెందిన బండ్లమూడి సీతారావమ్మ (96) మరణంలోనూ ఆదర్శాన్ని చాటుకున్నారు. ఈ నెల 18న అనారోగ్య కారణాలతో మృతి చెందారు. తన మరణానంతరం తన కళ్లను దానం చేయాలని, శరీరాన్ని పరిశోధనల నిమిత్తం వైద్య కళాశాలకు అప్పగించేందుకు గుంటూరు జిల్లా అవయవ దాతల సంఘం ద్వారా అంగీకార పత్రాన్ని వైద్యకళాశాలకు గతంలో అందించారు. ఆమె నిర్ణయం మేరకు సావిత్రిబాయి పులే ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు అట్లూరి జ్యోతి.. సీతారావమ్మ కార్నియాలను విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు, మృతదేహాన్ని ప్రత్తిపాడు మండలం కాటూరి వైద్యకళాశాలకు వైద్య పరిశోధనల నిమిత్తం మంగళవారం అందజేశారు.

ఆది నుంచి ఆదర్శ జీవనమే..: సీతారావమ్మకు 9 ఏళ్ల వయసులోనే వివాహం జరిగిన తర్వాత భర్త మరణించారు. కందుకూరి వీరేశలింగం ఆదర్శాలతో బండ్లమూడి సుబ్బారావును వితంతు పునర్వివాహం చేసుకుని ఆదర్శంగా నిలిచారు. భర్త సహకారంతో హిందీ పండిట్ విద్య అభ్యసించారు. ఒక వైపు ఆరుగురు సంతానంతో కుటుంబాన్ని నెట్టుకొస్తూ...సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనేవారు. సీతారావమ్మ తమ్ముడు నాగభైరవ సాంబశివరావు కొన్నేళ్ల క్రితం మృతి చెందగా, ఆంధ్ర మెడికల్ కళాశాలకు మృతదేహాన్ని అప్పగించారు. ఆ సమయంలోనే సీతారావమ్మ కూడా తాను మృతి చెందిన తర్వాత మృతదేహాన్ని వైద్య కళాశాలకు కుటుంబ సభ్యులు అందిస్తారని అంగీకారపత్రం అందించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 118, రిటైల్ ధర - 145, చికెన్ విత్‌స్కిన్ - 225, చికెన్ స్కిన్‌లెస్ - 254.
కృష్ణాజిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -118 రిటైల్ ధర 145 చికెన్ విత్ స్కిన్ - 225 చికెన్ స్కిన్‌లెస్ - 254.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 119, 126, 137 చికెన్ విత్ స్కిన్ - 226 చికెన్ స్కిన్‌లెస్ - 236.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టిస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV – A
[See Proviso to Rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ అడపాల వి శివ రామకృష్ణ, తండ్రి: వెంకటప్పయ్య, ఫ్లాట్ నెం.301, ఎ బ్లాక్, Avalon Blossoms County, ఎబిసి వాటర్ వ్యూ, గోరంట్ల, గుంటూరు-522034. వేరొక చిరునామా: డోర్ నెం.2-35/1, మెయిన్ రోడ్, కాకాని, గుంటూరు-522601, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారు డిమాండ్ నోటీసు తేది. 21-05-2025 ప్రకారం తేది 21-05-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 37,72,016/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై రెండు వేల పదహారు రూపాయలు మాత్రమే) + తేది. 22-05-2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై తేది: 29-06-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించటమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గోరంట్ల గ్రామం తాలూకు డి.నెం. 88/2రు య. 0-68 సెంట్లు మింజుమలె య. 0-35 సెంట్ల మింజుమలె చ.గ. 558 లున్నూ, డి.నెం. 91 రు. య. 1-78 సెంట్లు పూరా చ.గ. 8615-2లున్నూ వెరశి రెండు నెంబర్లు ఏకఖండముగాయున్న ప్రస్తుత కొలతలననుసరించి చ.గ. 9085లు స్థలమునకు హద్దులు. తూర్పు : డి.నెం. 90/1రులో యర్రంశెట్టి శారద గారి స్థలము హద్దు, దక్షిణం: డి.నెం. 89రులోని స్థలము హద్దు, తి.తూర్పు : డి.నెం. 89రులోని స్థలము హద్దు, తి.దక్షిణం: అ. 40లు వెడల్పుగల రోడ్డు హద్దు, పడమర: మెస్సర్స్ శివా కన్‌స్ట్రక్షన్స్ వారి ఆస్థి హద్దు, ఉత్తరం: మొగిలి వెంకటరత్నం వగైరాల స్థలము హద్దు. తి.తూర్పు : డి.నెం. 90/1రులో పోరుమళ్ళ పద్మావతిగారి స్థలము హద్దు, తి.ఉత్తరం : డి.నెం. 90/1రులో పోరుమళ్ళ పద్మావతిగారి స్థలము హద్దు.
ఈ హద్దుల మధ్య గల చ.గ. 9085లు లేక చ.మీ. 7596-24 ర్లు స్థలములో 168 జి.ఓ. ప్రకారం ప్రజోపయోగార్థము లోకల్ బాడీ గుంటూరు నగర పాలక సంస్థకు చెందిజేయవలసిన చ.గ. 909లు స్థలము పోను మిగిలిన చ.గ. 8176లు లేక చ.మీ. 6836-19ర్లు స్థలములో అనిర్దిష్టపు, అవిభాజ్యపు చ.గ. 365.308లు స్థలములో అవిభాజ్యపు, అనిర్దిష్టపు చ.గ. 52-959లు స్థలము.. అందలి
షెడ్యూల్-బి: పై తెలిపిన ఎ-షెడ్యూలు దాఖలా పూర్తి విస్తీర్ణములో నిర్మించబడియున్న "AVALON BLOSSOMS COUNTY" అపార్టుమంటు కాంప్లెక్స్, ఎ-బ్లాక్ నందలి సెకండ్ ఫ్లోర్‌లోని (డబుల్ బెడ్‌రూమ్) చ.అ. 1225లు (కామన్ ఏరియాతో మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) గల ఫ్లాటు నెం.ఎ-301రు గల ఫ్లాటుకు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.
ఈ హద్దుల మధ్య చ.అ. 1225లు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) గల ఎ-బ్ల